




# మనం

## ఖమ్మం

### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

మంగళవారం । 29 । ఆగష్టు । 2023 । పేజీలు : 9


## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి శ్రద్ధ వహించండి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల**

**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 28 (మనంప్రతినిధి) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక జిల్లా అధికారులను ఆదేశించారు . సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు . దరఖాస్తులు పరిశీలించిన కలెక్టర్ ఆయా మండలాల తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడి సమస్య యొక్క స్వభావాన్ని తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు . ప్రజావాణిలో వచ్చిన ముఖ్యమైన దరఖాస్తులు :చర్ల మండలం , కొత్తపల్లి గ్రామానికి చెందిన బట్ట అనిత భర్త లేటు మంచర్ల జగదీష్ కల్లూరు మండలం , చెన్నూరు గ్రామంలో స్కూల్ అసిస్టెంటుగా పనిచేస్తూ ఎన్నికల విధుల్లో కరోనాతో మరణించారని , కారుణ్య నియామకానికి దరఖాస్తు చేసుకున్నానని కావున తనకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు కొరకు జడ్పి సిఈఓకు ఎండార్స్ చేశారు . పాల్వంచ పట్టణానికి చెందిన కె.ప్రకాశం యన్యండిసిలో పని చేస్తూ 1999 సంవత్సరంలో విఆర్ఎస్ తీసుకున్నానని , ప్రతి నెలా వేయి రూపాయలు మాత్రమే పించను వస్తున్నదని , 65 సంవత్సరాలు పైబడిన తనకు వృద్ధాప్య పించను మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేశారు . భద్రాచలం మండలం , రాజుపేట కాలనీకి చెందిన ఎ.రామక్రిష్ణ సైకిల్ షాపులో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నానని , ఆర్థిక 8లో..

## ఇల్లందు బస్ డిపో ప్రారంభం

- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి ఘన స్వాగతం
- జై తెలంగాణ నినాదంతో దద్దరిల్లిన ఇల్లందు పట్టణం
- బస్ నడిపిన మంత్రి
- బిఆర్ఎస్‌లో జోష్



**ఇల్లందు, ఆగస్టు 28 (మనం న్యూస్):** ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన ఇల్లందు నియోజకవర్గ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో భారీ జన సందోహంతో మేళతాళాలు డప్పు నృత్యాల మధ్య బస్ డిపో ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ కి స్థానిక శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ , ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు , వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా పాల్గొనడం జరిగింది..మొదటగా ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ వద్ద భారీ శ్రేణులతో భారీ ర్యాలీతో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ గ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి ఘన స్వాగతం పలికిన తదనంతరం ఇల్లందు మండలంలోని లలితాపురం నుండి కరెంట్ ఆఫీస్ వద్ద సెంట్రల్ లైటింగ్ రోడ్డు డివైడర్ పనులకు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎంపీ కవిత శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. అనంతరం భారీ ర్యాలీతో కొత్త బస్టాండ్ వరకు పార్టీ శ్రేణులతో ప్రజలతో తరలి వెళ్లి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ బస్ డిపోని ప్రారంభించారు. మొదటగా బస్సు ఎక్కి ప్రారంభించి ఇల్లందు ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ తరపున బహుమతిగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అందించడం జరిగింది.. సభా వేదికపై మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆనాడు ఎమ్మెల్యే హరి ప్రియ



నాయక్ సారథ్యంలో మునిసిపల్ ఎలక్షన్లలో భాగంగా ఇల్లందు ప్రాంతంలో బస్ డిపో నిర్మాణానికి చేసిన వాగ్దానాన్ని 100కు 100% రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ 8లో..

## కెసిఆర్ పాలనకు చరమగీతం పాడుదాం...

- కల్వకుంట్ల కుటుంబానికి లక్షల కోట్ల ఆస్థులెక్కడివి
- దేశంలో, రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పాలన కాంగ్రెస్ తోనే సాధ్యం
- –సమన్వయంతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములుకండి
- చేరికల సభలో భట్టివిక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ నింపిన భట్టి, పొంగులేటి కలయిక



**మధిర, ఆగష్టు 28(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను సాకారం చేసేందుకు ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇస్తే అది కల్వకుంట్ల కుటుంబానికి వరంగా మారిందని, కార్పోరేటు శక్తులు, బడా నాయకులు, పెత్తందార్ల పాలనలో



ప్రజలు నలిగిపోతున్నారని సిఎల్పీనేత మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామ సమీపంలోని శ్రీరస్తు వంక్షన్ లో దెందుకూరు గ్రామ సర్పంచ్ కోట విజయశాంతి,సొసైటీ చైర్మన్ కోటవెంకటకృష్ణ దంపతులు ఏర్పాటుచేసిన చేరికల సభలో' పొంగులేటి అనుచరులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలనుండి మధిర, ఎర్రుపాలెం, 8లో..

# వ్యావహారిక భాషోద్యమ శీలి గిడుగు రామమూర్తి




'భాష సంస్కారపు పొలిమేరలు దాటుకూడదు' అని నమ్మిన వారిలో గిడుగు వెంకట రామమూర్తి గారు ఒకడు.

మనకు విలువలు లేకపోయినా..భాషకు విలువలు లేకపోయినా జాతికి దుర్గతి తప్పదు. వ్యవహారిక భాషా ఉద్యమంలో గిడుగు రామ్మూర్తి పంతులుగారు నిర్వహించిన పాత్ర అద్వితీయం. రామమూర్తి పంతులుగారు తెలుగు లిఖిత భాషలో వచన భాషకు (గ్రాంధిక భాషకు ) ఆనాటి ఛాందస పండితుల విధించిన కటోర నియమ నిబంధన నుండి విముక్తిని సాధించడమే ధ్యేయంగా పెట్టుకొని తన సర్వసక్తులు వినియోగించారు, తన జీవితకాలం కష్టపడ్డారు. గిడుగు రామ్మూర్తి పంతులుగారు భాషా విషయంలోనే కాదు అనేక విషయాల్లో అసమాన పండితులు. ముఖ్యంగా వ్యవహారిక భాష ఉద్యమంలో పంతులుగారు ఆ భాష పట్ల దాని చరిత్ర పట్ల చేసిన పరిశోధన, చారిత్రక వివరాలు సేకరించిన సంచయాలు అన్ని ఇన్ని కావు. పంతులుగారు నడుస్తున్నా కూర్చున్నా..మిత్రులు కలిసినా తెలుగు భాష గురించే మాట్లాడే వారు, ఖాళీ సమయాల్లో ఆలోచిస్తూ ఉండేవారు. సందర్భం ఏదైనా ఆయన మాటల్లో తెలుగు భాష ప్రస్తావన తప్పక రావాల్సిందే.

పంతులు గారి ధారణ శక్తి అద్వితీయం. తెలుగు వ్యాకరణాలన్నిటినీ చదివారు ఇవన్నీ అసమగ్రంగా ఉన్నాయని సమగ్రమైన వ్యాకరణాన్ని తయారు చేయాలని పూనుకున్నారు. ఇందుకోసం ఆయన దాదాపు 15 సంవత్సరాల పాటు అహోరాత్రులు కష్టపడి విషయాలను సేకరించారు.

గిడుగు రామమూర్తి పంతులుగారు గొప్ప భాషా శాస్త్రవేత్త, పరిశోధకుడు, గ్రంథ పరిష్కర్త, శాసన పరిష్కర్త, పత్రికా రచయిత, విద్యావేత్త ప్రజాస్వామిక వ్యాధి మానవతావాది.

భాషా బోధన గురించి కాకుండా శాస్త్ర విషయాల బోధన గురించి కూడా గిడుగు వారు ఆనాటి విద్యాశాఖ అధికారిగా ఉన్న జె ఏ యెట్స్ తో చర్చించేవారు. యెట్స్ గారికి వాడుక భాషలో పుస్తకాల్లోని భాష ఎందుకు ఉండడం లేదని ప్రశ్న లేవనెత్తారు. వీరిద్దరూ కలిసి 'ద టీచర్' అనే పత్రికను స్థాపించారు.విద్యా స్థాయికి చెందిన బోధన పద్ధతులపై అధ్యాపకులను ఉపయుక్తమయ్యే పత్రిక ఇది.

గిడుగు రామ్మూర్తి వారి కుటుంబం ఆరంభంలో తూర్పుగోదావరి జిల్లా అమలాపురానికి సమీపాన ఉన్న ఇందుపల్లి గ్రామంలో నివసించే వారు. ఆ ప్రాంతంలో కరువు ఏర్పడిన కారణంగా విజయనగరం వెళ్లి అక్కడ స్థిరపడి విజయనగరం వాస్తవ్యులయ్యారు.

గిడుగు రామ్మూర్తి తండ్రి గారు వీర్రాజు గారు తల్లి వెంకమాంబ 29 ఆగస్టు 1863 లో ఈ పుణ్యదంపతులకు రామమూర్తి గారు జన్మించారు. చదువు అనంతరం ఎఫ్ఏ పరీక్ష పాసైన గిడుగు గారికి సబ్ రిజిస్ట్రార్ గా ఉద్యోగం వచ్చింది తల్లి అనారోగ్యం కారణంగా ఆ ఉద్యోగంలో చేరలేదు.

1936లో పర్లాకిమిడిలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న గిడుగు గారు అక్కడ నివసిస్తున్న సవరల పరిస్థితి చూసి వారికీ వారి భాషలో విద్యను నేర్పాలని తాపత్రయపడ్డారు. ఎన్నో సంవత్సరాలు కష్టపడి వారి భాష నేర్చుకున్నారు. దీనికై ఒక గిరిజన కుర్రవాడిని తన ఇంట్లోనే ఉంచుకొని ఆ భాషపై పట్టుసాధించారు. సవరల విద్యాభివృద్ధి కోసం పాఠశాలలు ఏర్పాటు చేయాలని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వన్ని కోరగా అప్పటి జిల్లా కలెక్టర్ మెకార్టే గారికి ఏమాత్రం ఇష్టం లేని కారణంగా ఆ ప్రయత్నం విఫలమైంది.

అయినా పట్టు వదలక గిడుగు గారు సవర భాష కై కృషిచేసి తెలుగు–సవర నిఘంటువును రచించారు. సవర భాష లోనే సవర కథలు, సవర పాటలు రచించి, సవర భాషకు సంబంధించిన వ్యాకరణం కూడా రచించడానికి పునాది వేశారు.

తన సొంత ధనాన్ని వెచ్చించి సవరల కోసం బడులు పెట్టించారు. ఎన్నో పుస్తకాలను రచించిన గిడుగు గారికి పారితోషకం ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పిస్తే దాన్ని సున్నితంగా తిరస్కరించారు కానీ ప్రభుత్వం ఇంతటి భాషా సేవకుడిని సన్మానించదల్చి 1911 లో జార్జి చక్రవర్తి రాజ్యాభిషేకం ఉత్సవంలో వీరికి సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ ను మరియు 1913లో రావు సాహెబ్ బిరుదును ప్రధానం చేశారు 1934లో సవర భాషలో కథలు పాటలు రచనలు చేసినందుకుగాను 'కైజర్ ఇ హింద్ 'పథకాన్ని గిడుగు గారికి బహుమతిగా ఇచ్చింది బ్రిటిష్ ప్రభుత్వం. వ్యవహారిక భాషను వ్యాప్తి చేసే క్రమంలో గిడుగు గారు స్థాపించిన 'తెలుగు పత్రిక ' గ్రాంథిక భాషా వాదుల అంగ బలం అర్థబలం ముందు నిలబడలేక ఏడాది కంటే ఎక్కువ కాలం నడవలేదు. అయినా ఏమాత్రం నిరుత్సాహ పడక తన ప్రయత్నాన్ని కొనసాగించారు. 1911లో గిడుగు గారు ప్రారంభించిన వ్యవహారిక భాషా ఉద్యమం 62 ఏళ్లపాటు సాగి 1973లో విజయవంతం అయింది. గిడుగు రామమూర్తి గారికి పట్టుదల చాలా ఎక్కువ తనకు సహించని విషయాల పట్ల చాల కఠినంగా వ్యవహరించేవారు. తను నివసించే..శ్వాసించే పర్లాకిమిడి పట్టణాన్ని మరియు ఆ తాలూకాలోని 200 గ్రామాలను ఆనాటి ప్రభుత్వం ఒరిస్సా రాష్ట్రంలో కలపడం జీర్ణించుకోలేని గిడుగు గారు 1936లో అదే రోజు అంటే ఆ రాష్ట్ర ప్రకటన చేసిన రోజే సతీ సమేతంగా రాజమండ్రి కి మకామ్ మార్చారు. రెండు దశాబ్దాలకు పైగా పరిశోధనలు సాగించి విద్యాభివృద్ధికి కృషిచేసిన పంతులు గారికి అక్కడ ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు.

కొవ్వూరులో జరిగిన సభలో పంతులు గారి ప్రసంగాన్ని విన్న వీరేశలింగం పంతులుగారు వారి వ్యావహారిక భాషావాదాన్ని సమ్మతించారు. తదనంతరం 1919లో ఏర్పడిన 'వర్ధమానాంధ్ర భాష పరవార్తక సమాజం' లో విరేశలింగం గారు అధ్యక్షులుగాను గిడుగు గారు జయంతి గంగన్న గారు కార్యదర్శులు గానూ ఉన్నారు. వీరేశలింగం గారు 'నవ్యాంధ్ర వ్యాకరణం' పేరిట ఒక విపులమైన వ్యాకరణం రాయడానికి పూనుకోగా గిడుగు గారు తాను ఎన్నో సంవత్సరాలు కష్టపడి సేకరించిన ప్రయోగ సంచయాలను..సామాగ్రిని ఆయనకిచ్చి పూర్తిగా సహకరించారు. కానీ దురదృష్టవశాత్తు కొన్ని నెలలకే వీరేశలింగం గారు స్వర్గస్తులయ్యారు. ఊహించని ఈ సంఘటనకు గిడుగు రామ్మూర్తి గారు చాలా బాధపడ్డారు. వీరేశలింగం గారి లాంటి గొప్ప మనిషి చేత ఇది ప్రపంచానికి తెలిస్తే బాగుండేది అని తన కొడుకు సీతాపతి తో చెప్పుకొని వాపోయారు.

పంతులుగారు భాషా పరిశోధనలో దాని చరిత్ర తెలుసుకోవడంలో ఎంత దిట్ట అంటే ఆ కాలంలో క్రీ.శ. 1900 పూర్వం ప్రాచీన లిపిని పరిణామ క్రమాన్ని అవపోసన పట్టి శిలా తామ్ర శాసనాలను చదవగల సామర్థ్యం ఉన్న వారు ముగ్గురే ముగ్గురు ఉన్నారు. దాంట్లో మొదటగా గురజాడ అప్పారావు గారు తర్వాత జయంతి రామయ్య గారు ఇక మూడో వ్యక్తి మన గిడుగు రామమూర్తి పంతులుగారు. గిడుగు గారి వ్యవహారిక భాష పోరాటం ఫలితంగా బ్రిటిష్ ప్రభుత్వం ఒక కమిటీ వేసింది గ్రాంధిక వ్యవహారిక భాషా శైలి విధానాన్ని పరిశీలించి విద్యార్థులకు ఏది మంచిదో నిర్ణయించడం ఈ కమిటీ పని (ఇంటర్మీడియట్ కంపోజిషన్ కమిటీ) గిడుగు రామ్మూర్తి గారు ఈ కమిటీలో సభ్యులు. వీరంతా అనేక సమావేశాలు సభలు నిర్వహించి అందరిని ఒప్పించి వ్యవహారిక భాష వాడవచ్చునని నివేదిక ఇచ్చింది. ప్రభుత్వం జీవో కూడా జారీ చేసింది కానీ సనాతన పండితులు ఆందోళన జరిపి వారి అంగ అర్థబలంతో ఒత్తిడి తెచ్చిన కారణంగా ఆ జీవోను వెంటనే రద్దు చేసింది బ్రిటిష్ ప్రభుత్వం.

ఓటమికి వెరవక పంతులుగారు ఎన్నో సభల్లో సమావేశాల్లో 'వాడుక భాష జీవద్భాష' అని పలువురిని ఒప్పించి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు.

అయితే ప్రభుత్వం, విశ్వవిద్యాలయాలు వ్యవహారిక భాషను ప్రతిష్టించడంలో వెనుకంజ వేసినా ..పత్రికలు మాత్రం రామ్మూర్తి గారితో ఏకీభవిస్తూ వారికి పూర్తిగా సహకారం అందించాయి. వ్యవహారిక భాషను ప్రోత్సహిస్తూ పత్రికలలో ప్రచురించాయి 1969లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు అకాడమీ ని స్థాపించింది. ఇంటర్మీడియట్ డిగ్రీ పుస్తకాలు వ్యవహారిక భాషలో ప్రచురిస్తున్నారు. ఆ తర్వాత ఒక్కొక్కటిగా మిగిలిన విశ్వవిద్యాలయాలు కూడా వ్యవహారిక భాషను ఆమోదించాయి. రామమూర్తి గారు 1879లో అన్నపూర్ణమ్మ గారితో వివాహం జరిగింది. 1885లో వీరికి ఒక కుమారుడు కలిగాడు. అతనే వెంకట సీతాపతి..తండ్రికి తగ్గ తనయుడుగా వారి భాష పరిశోధనా క్రమంలో తండ్రికి సహకరిస్తూ ఉండేవాడు. ఎన్నో రచనలకు తనకి సహాయకారిగా ఉండేవాడు సీతాపతి.1939 ఆంధ్ర విశ్వవిద్యాలయం వీరికి కళా ప్రపూర్ణ బిరుదును ప్రధానం చేసింది. గిడుగు రామ్మూర్తి గారు ఏదైనా ఒక విషయాన్ని తీసుకుంటే అది పూర్తయ్యే వరకు దానిని వదిలిపెట్టే మనస్తత్వం కాదు.'కొందరు పుడుతూనే గొప్పగా గొప్పవారుగా పుడతారు కొందరు స్వయం శక్తి చేత స్వయంకృషి చేత జీవితంలో గొప్పతనం సాధిస్తారు మరికొందరికి పరిస్థితులు ప్రాబల్యం గొప్పతనాన్ని ఆపాదించి పెడుతుంది ' ఇవి షేక్స్పియర్ గారి మాటలు ఈ మాటలు తన గిడుగు గారికి బాగా అబ్బుతాయి1880 నుండి 30 సంవత్సరాలు ఉపాధ్యాయంగా పనిచేసిన రామమూర్తి పంతులు గారు విశ్రాంతి తీసుకోవాలని తలచి 1911లో పదవీ విరమణ చేశారు. అధర్మం, అన్యాయం అనుకున్న పని గిడుగు రామ్మూర్తి పంతులుగారు ఏనాడూ చేయలేదు. వేరొకరు చేయబోయిన ప్రతిఘటించేవారు 'లెటర్ రైటింగ్ మధుర కవిత వంటిదని రామ్మూర్తి గారు భావించేవారు వారు.

పుట్టిన గ్రామాన్ని మాతృ సమానంగా ప్రేమించారు. అస్పృశ్యత పాటించడం కళంకమని భావించారు. అయితే గ్రాంథిక వాదాన్ని నిరసించినా వ్యక్తులను ఎన్నడూ ద్వేషించలేదు గిడుగు గారు.

గిడుగు రామ్మూర్తి గారి నమ్మకాలు, మిత్రులతో పెంచుకున్న మమతాను రాగాలు, గురువుల పట్ల నిలుపుకున్న ఆరాధనలు వారిని ఒక విశ్వ ప్రేమికుడిగా...సత్యశోధకుడిగా ఎదగడానికి సోపానాలై సహాయపడ్డాయి. లోతైన వారి పాండిత్యం సాగర సమానం.?విశాలమైన వారి హృదయము గగన తల సమానం ఇటువంటి మహోన్నత వ్యక్తి దాదాపు 77 సంవత్సరాలు తన జీవితకాలంలో భాష ఉన్నతి తప్ప మరొకటి తెలియనట్లుగా జీవించారు. ఇటువంటి గొప్ప విద్యావేత్త 1940 జనవరి 22వ తేదీన స్వర్గస్తులై చాలామంది తెలుగు అభిమానులను తెలుగు ప్రజలను శోకసముద్రంలో ముంచి వెళ్లిపోయారు.

2008 లో భారత ప్రభుత్వం తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించడం తెలుగు వారందరికీ గర్వకారణం. మొన్ననే మన్ కి బాత్ కార్యక్రమంలో మన దేశ ప్రధాని మోడీగారు ఆగస్టు 29 న గిడుగు వేంకట రామమూర్తి గారి జయంతి రోజున 'తెలుగు భాషా దినోత్సవాన్ని ' జరుపుతామని ప్రకటించడం తెలుగు వారందరికీ ముఖ్యంగా గిడుగు రామ్మూర్తు గారి అభిమానులందరికి చాల శాంతోషాన్నిచ్చింది. తెలుగు వ్యహరిక భాషా పితామహుడిగా పేరున్న రామ్మూర్తి పంతులు గారికి కేంద్ర ప్రభుత్వం తరపున దక్కిన అత్యున్నత గౌరవంగా భావించవచ్చు. ప్రస్తుతం విద్యార్థులందరూ వాడుక భాషలో..వ్యావహారిక భాషలో సులువుగా విద్యనభ్యసిస్తున్నారంటే అది గిడుగు రామమూర్తి గారి చలవే అని చెప్పవచ్చు. నేటి తరం తెలుగు రచయితలు యువకులు, ఉపాధ్యాయులు వీరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆంగ్ల భాష మోజులో పడి అరకొర తెలుగుతో అజంతా భాషకు ఆపద తెస్తున్న తీరును, దురవస్థను నిరసిస్తూ మరో భాషా ఉద్యమానికి పూనుకొని తెలుగు భాషను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

**నేడు గిడుగు వేంకట రామమూర్తి జయంతి – 'తెలుగు భాషా దినోత్సవం)**



--
**నయీమ్ పాష**
**తెలుగు అధ్యాపకులు,**
**సాహిత్య విమర్శకులు**
**ఖమ్మం**
**99089 16783**

## ఎంఎల్ఏ రాములు నాయక్‌ను కలిసిన మదన్‌లాల్



**వైరా రూరల్, ఆగష్టు 28(మనం న్యూస్) :** వైరా శాసనసభ్యులు లావుడియా రాములునాయక్‌ని, మాజీ ఎంఎల్ఏ, బిఆర్ఎస్ వైరా అభ్యర్థి బాణోత్ మదన్‌లాల్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించారు.

## తహశీల్దార్ నరేష్‌ను కలిసిన మీసేవ నిర్వాహకులు...



**కరకగూడెం, ఆగస్టు 28 (మనం న్యూస్):** కరకగూడెం మండలం నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన నరేష్ ను కరకగూడెం మీసేవ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నరేష్ మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యాలు కలిగించకుండా మీసేవ నిర్వాహకులు సేవలు అందించాలని ఆయన కోరారు. ధ్రువపత్రాలలో తప్పులు లేకుండా చూడాలని ప్రజల వద్ద నుండి అధిక రుసుములు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాసిల్దార్ ను కలిసిన వారిలో సరోజినీ, జగపతి చంద్రశేఖర్, ఆర్ ఐ లు, రాజు, హుస్సేన్ ఉన్నారు.

# విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాం

## వామపక్ష జిల్లా నేతలు

### సత్తెనపల్లి రామకృష్ణ స్థూపం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నివాళులు....



**ఖమ్మం, ఆగస్ట్ 28(మనం న్యూస్) :** విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమర వీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం లోని విద్యుత్ అమరవీరుడు సత్తెనపల్లి రామకృష్ణ స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ''జోహార్ విద్యుత్ అమరవీరులకు జోహార్, నశించాలి నశించాలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి. కాపాడుకుందాం కాపాడుకుందాం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం. రద్దు చేయాలి విద్యుత్ సవరణ బిల్లు-2020 రద్దు చేయాలి.'' అని పెద్దపెట్టున నినదించారు. అనంతరం 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీలకు వ్యతిరేక ప్రదర్శన ప్రదేశం సందర్భంగా షహిద్ చౌక్ వద్ద (బషీర్ బాగ్) వద్ద పోలీసుల జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 23వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ వామపక్ష నాయకులు కార్యకర్తలు చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, ప్రజాపంథా జిల్లా నాయకులు మాట్లాడారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గిరి, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నిడివి లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ, ఆనాడు చంద్రబాబునాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావడానికి ప్రయత్నించారని విమర్శించారు. విద్యుత్ రంగం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దు అని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్తు లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందని, 23 ఏళ్లు గడుస్తున్న ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందు మెదలాడుతున్నాయన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు మరింత కష్టాలలోకి నెట్టబడుతున్నారని తెలిపారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమర వీరుల త్యాగాల వల్లనే నేటికి కూడా విద్యుత్ చార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమం నుంచి వైదొలగుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడే ప్రమాదం ఉందన్నారు. ప్రపంచ బ్యాంకు, కార్పొరేట్ కనుసన్నల్లో మోడీ పాలన నడుస్తున్నదిని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కళ్యాణం వెంకటేశ్వరరావు వై. విక్రమ్ సిపిఐ జిల్లా నాయకులు సింగు నరసింహారావు పోటు కళావతి, ఎండి సలాం ప్రజాపంథా జిల్లా నాయకులు రామయ్య శీను, కే పుల్లయ్య, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం గుడికి భూమి పూజ చేసిన ఎంఎల్ఏ కందాళ



**ఖమ్మం, ఆగష్టు 28(మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేట కాలనీలో శ్రీ శ్రీ శ్రీ శివాలయం (శ్రీ లలిత త్రిపుర సుందరి సమేత చంద్రమౌళీశ్వర స్వామి) ఆలయానికి సోమవారం రామన్నపేట శివాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భూమి పూజను పాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా చేశారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గుడిని అభివృద్ధి చేసుకోవాలని, గుడికట్టంగా మిగిలిన స్థలంలో కమ్యూనిటీ హాల్ కట్టుకునే విధంగా చర్యలు చూసుకోవాలని అన్నారు. తన వంతు సహాయంగా 10 లక్షల విరాళాలు ఇస్తానని ప్రకటించారు. దేవాలయాన్ని పెద్దలందరూ సమిష్టిగా గుడి నిర్మాణం చేయాలని అన్నారు. అనంతరం రామన్నపేట కాలనీలోని ప్రజల కోరిక మేరకు పెద్దమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి 3 లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ జెడ్పిటిసి వరప్రసాద్, డివిజన్ కార్పొరేటర్ నిరంజన్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణు, వైఎస్ఆర్ టిపి నాయకులు రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ,సభ్యులు ,సుడా డైరెక్టర్ గుడా సంజీవరెడ్డి,డివిజన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా నుంచి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ లోకి చేరిక



**ఖమ్మం, ఆగష్టు 28(మనం న్యూస్) :** తెదేపా పార్టీలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న చల్లా రామకృష్ణ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పంపింగ్ వెల్ రోడ్డు, రమణగుట్ట, ఖానాపురం, రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 150కుటుంబాలకు చెందిన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పొంగులేటి తన క్యాంపు కార్యాలయంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ లో చేరిన నాయకులకు, కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.

# జిల్లాలో పొంగులేటి పర్యటన



**ఖమ్మం, ఆగష్టు 28(మనం న్యూస్) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలోని పాలేరు, ఖమ్మం, వైరా నియోజకవర్గాల్లో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని గూడ వీరారెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన ధరావత్ మోహన్ కుమారుని అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఖమ్మం నగరంలోని చైతన్యనగర్ లో పుచ్చకాయల వెంకటేశ్వర్లు యాదవ్ నూతన గృహవేశ వేడుకలో పాల్గొన్నారు. వైయస్ఆర్ కాలనీలో ఓ వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టువస్త్రాలను కానుకగా అందించారు. అదేవిధంగా ఓ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం కొణిజర్ల మండలం పెద్దమునగాలలో సర్పంచ్ పరికపల్లి శ్రీను తల్లి వెంకటలక్ష్మి దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించారు.

# సిసి డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ..



**ఖమ్మం, ఆగష్టు 28(మనం న్యూస్) :** ఖమ్మం నగరంలోని రూ.23వ డివిజన్ ముస్తఫా నగర్ నందు రూ.90 లక్షలతో నిర్మించనున్న సిసి డ్రెయిన్ల నిర్మాణ పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. డివిజన్ లో ఒకే సారి కాల్వల నిర్మాణ కోసం రూ.90 లక్షలతో శంకుస్థాపన చేసింది కేసిఆర్ ప్రభుత్వమే అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం సభలో స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ (ఎస్‌డిఎఫ్) నిధులు ఇవ్వగా అవి మొత్తం కేవలం డ్రైన్ల కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఎవరైనా ఖమ్మం నుండి వెళ్లి మళ్ళీ తిరిగి వచ్చే సరికి ఖమ్మం మారిపోతుందని, అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు.70 ఏళ్ల చరిత్రలో ఖమ్మం కు మంత్రి పదవి రాలేదని, వచ్చిన అవకాశాన్ని చాలా అద్భుతంగా వినియోగించుకుని క్లీన్ ఖమ్మంగా మార్చుకున్నామని అన్నారు. ఖమ్మం అభివృద్ధికి ఇంకా అనేక ఆలోచనలు నా మదిలో ఉన్నాయని, వాటన్నిటిని అమలు చేయాలంటే తనకు మళ్ళీ అవకాశం కల్పించాలని కోరారు. రానున్న రోజుల్లో ఖమ్మం హైద్రాబాద్ కు ధీటుగా నిలుస్తుందన్నారు. పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగితే ఇంకా ఎవరి అవసరం ఖమ్మంకు లేదని స్పష్టం చేశారు. బిసిలకు ఆర్థిక సహాయం, దళిత బందు ఇక అనేక పథకాలు అందిస్తున్నామని అన్నారు. ఖమ్మం నగరంలో పేద ఎంటి ఆడపిల్లకు పెళ్లి చేస్తే కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ పథకం ద్వారా రూ.లక్ష రూపాయలు ఇంటికే తెచ్చి ఇస్తున్నామని గుర్తు చేశారు. మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ మక్బూల్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, డిఈ నవ్యజ్యోతి, స్వరూపరాణి, నాయకులు షకీన, రమాదేవి ఉన్నారు.

# మిని అంగన్వాడి టీచర్ లను మెయిన్ గా గుర్తింపు..

### కేసీఅర్ చిత్రపటానికి అంగన్వాడీ టీచర్స్ తో పాటు క్షీరాభిషేకం చేసిన మంత్రి పువ్వాడ

మిని అంగన్వాడి టీచర్ లను మెయిన్ అంగన్ వాడి లుగా గుర్తించి అప్గ్రేడ్ చేసి వారి పదవి విరమణ వయస్సును 65 సంవత్సరాలకు పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ వీడియోస్ కాలనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కేసీఅర్ చిత్రపటానికి అంగాన్వాడిలతో కలిసి మంత్రి పువ్వాడ క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్ హాసన్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఎండి వై పాష, అంగన్వాడీల గౌరవాధ్యక్షులు మాటూరు లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లా మినీ టీచర్స్ అధ్యక్షురాలు ఎండి షహనాజ్, జ్యోతి, శైలజ, అరుణ, కుమారి, సరోజ, ఇందిరా, కోటమ్మ, సునీత, శారద, సదామున్, సునీత, పారిజాతం, లక్ష్మీ, పద్మ రత్నకుమారి, రాణి తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ స్మారక నాణెం విడుదలపై ఎమ్మెల్యే సండ్ర హర్షం



**సత్తుపల్లి, ఆగష్టు 28(మనం న్యూస్):** స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో ముద్రించిన రూ 100 స్మారక నాణాన్ని ఢిల్లీలో రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా విడుదల చేయడం పట్ల సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హర్షం వ్యక్తం చేశారు. తెలుగు సినిమా ప్రస్థావన వస్తే మొదటిగా చెప్పుకునే పేరు నందమూరి తారక రామారావు. అని, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడిగా తెలుగు ప్రేక్షకుల్లో ఆయన స్థానం చిరస్మరణీయం అని అన్నారు.వారి శత జయంతి సందర్భంగా రూ 100 స్మారక నాణాన్ని విడుదల హర్షించదగ్గ విషయం అన్నారు. రాజకీయాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారని, ప్రజా హిత కార్యక్రమాలతో ప్రజాభిమానం పొందారని గుర్తు చేశారు.

# మట్టిలో మాణిక్యం

- సకల కళా వల్లభుడు నాగసాయి...
- మధురమైన గొంతుతో అలరిస్తున్న గాయకుడు











**ఖమ్మం, ఆగష్టు 28(మనం న్యూస్) :** గత 22 సంవత్సరాలుగా భక్తి పాటలు పాడుతూ శ్రోతలను అలరిస్తున్న నాగ సాయి ఓ నిరుపేద కుటుంబం లో బాణాపురం గ్రామానికి చెందిన రాయల పద్మకు జన్మించాడు , తన తల్లి చూపిన బాటగా ఆధ్యాత్మిక రంగంలో ప్రయాణం చేస్తూ , చిన్నతనం నుండే ఎన్నో కష్టాలను , నష్టాలను , అవమానాలను భరిస్తూ మన భారత దేశంలో, ఇతర రాష్ట్రాల్లో ఎన్నో పవిత్ర క్షేత్రాలలో భక్తి గీతాలు ఆలపించి , భగవత్ బంధువులను ఆనందింపజేస్తూ మానసిక ఉల్లాసాన్ని పంచుతున్నాడు . పాటలు పాడడమే కాదు తనదైన శైలిలో జనరంజికమైన భక్తి గీతాలు , జానపద గీతాలు , తత్వ గీతాలు ,సమాజంలో జరిగే మంచి చెడులు పై స్పందిస్తూ సేవా గీతాలు , సామాజిక స్పృహ కలిగించే సాహిత్యాలు రాస్తూ పాటతో నా ప్రయాణం అంటూ అందరిని అలరింప చేస్తున్నాడు . సోషల్ మాధ్యంలో తన పాటలను అందరికీ అందుబాటులో ఉంచుతూ ఎన్నో వేదికలపై వందల ప్రదర్శనలు అందించిన నాగసాయి ని ఎందరో ప్రశంసించారు. ఎన్నో అవార్డులు, ఎన్నో సత్కారాలు అందుకుంటూ భక్తి గీతాలు ఆలపించడంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డు లో తన బృందానికి స్థానం సంపాదించుకున్నాడు .ఈ ప్రయాణంలో మెగా రికార్డ్స్ క్రియేషన్స్ హైదరాబాదు వారి ద్వారా విశ్వ కవి రవీంద్రనాథ్ ఠాగూర్ నేషనల్ అవార్డు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు , డాక్టర్ దాసరి నారాయణరావు అవార్డు , ఉగాది పురస్కారం , ఇండియన్ ఐకాన్ అవార్డు , దసరా పురస్కారం , మెగా ఇండిపెండెన్స్ డే అవార్డు ఇలా ఎన్నో ప్రతిభా పురస్కారాలు అందుకున్నాడు. రంగస్థల నాటకాలలో కూడా రాణిస్తూ పాదుక పట్టాభిషేకం , చింతామణి , యయాతి వంటి నాటకాలలో చిన్న చిన్న పాత్రలు పోషించారు . తెలుగు చలన చిత్ర సీమలో అడుగుపెట్టి వందే భారత్, మా ఊరి విజయం , కడదాక నీవెంట , ఎర్రర్ 420 , కల్లూరు అప్పయ్య , అమ్ము , సినిమా పిచ్చోళ్ళు , ఫ్రీడమ్ వంటి చిన్న , పెద్ద తరహా చిత్రాలలో విభిన్న పాత్రలు పోషిస్తూ నటుడుగా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నాడు .స్వయం కృషితో సింగర్ , రైటర్ , యాంకర్ , యాక్టర్ గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్న నాగసాయి కళా రంగంలో ఉన్నతమైన స్థానాన్ని పొందాలి అని పలువురు ఆత్మీయ బంధువులు , మిత్రులు , శ్రేయోభిలాషులు , అభిమానులు ఆకాంక్షించారు .




# రైతులపై బిజెపి వి మొసలి కన్నీరు

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్
### ఖమ్మంలో అమిత్‌షా షో ఫ్లాప్
### నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్



**ఖమ్మం, ఆగష్టు 28(మనం న్యూస్) :** బీజేపీ పార్టీ రైతులపై మొసలి కన్నీరు పెడుతుందని, ఖమ్మంలో బీజేపీ షా షో అట్టర్ ఫ్లాప్ అయిందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్లు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివారం జిల్లా లో జరిగిన రైతు ఘోష బీజేపీ బరోసా సభ పై సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో వారు విలేకరులతో మాట్లాడారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ....బిజెపి బీ ఆర్ఎస్ రెండు ఒకే నాణేనికి చెందిన బొమ్మ బొరుసులు అనేది షా సభతో తేటతెల్లం అయిందని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ సభ పెడితే రాష్ట్ర ప్రభుత్వం సభను బగ్నం చేయడానికి శతవిధాల ప్రయత్నం చేసిందని బిజెపి సభకు ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లను చేసి ఆర్టీసీ బస్సులను సైతం జన సమీకరణ కు వాడుకుందని విమర్శించారు. నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్ లో ఒక సభలో మాట్లాడుతూ....బీఆర్ఎస్ పార్టీ, కవిత ప్రస్తావన తీసుకురావడం పలు అనుమానాలకు తావిస్తోందని తెలిపారు.రైతు వ్యతిరేక చట్టాలపై పంజాబ్ సహా ఇతర రాష్ట్రాల రైతులు ఆందోళన చేస్తుంటే వారిని పట్టించుకోలేని బిజెపి తెలంగాణ రైతులకు అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పడం సిగ్గు చేటని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ రెండు ఒకటి కాదనే నిరూపించుకోవడానికి రెండు పార్టీలు తీవ్రంగా శ్రమిస్తున్నాయని ఆరోపించారు.కానీ తెలంగాణ ప్రజానికానికి రెండు పార్టీలు ఒక చెట్టు కొమ్మలు అని అర్థం చేసుకున్నారని తెలిపారు. బిజెపి బిఆర్ఎస్ ఉమ్మడి శత్రువు కాంగ్రెస్ కాబట్టి రెండూ కలిసి కాంగ్రెస్ ని దెబ్బతీయాలని చూస్తున్నాయని విమర్శించారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...ఖమ్మం లో జరిగిన అమిత్ షా షో అట్టర్ ఫ్లాఫ్ అయిందని తెలిపారు. రైతు ఘోష బిజెపి బరోసాతో రైతులకు ఒరిగిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ను దెబ్బ తీయాలని చూస్తున్న ప్రయత్నమే బిజెపి సభ అన్నారు. రోజు రోజుకు కాంగ్రెస్ కు చేరికలు పెరుగుతున్నాయని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. అనంతరం పాలేరు పిసిసి సభ్యులు రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ...గాంధీ కుటుంబాన్ని విమర్శించే స్థాయి అమిత్ షా కు బిజెపి కు లేదని అన్నారు.బిజెపి సభతో రైతులు ఏం హామీ ఇచ్చారో చెప్పాలని అన్నారు. రైతు ఘోష కంటే బీజెపి ఘోష అని నామకరణం చేస్తే బావుండేది అని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, నగర కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, అంజని కుమార్, యడవల్లి నాగరాజు, మోహన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఉదయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# బీజేపీ బీఆర్ఎస్ రెండు ఒకటే

### రైతు గోస కాదు.. బీజేపీ గోస
### టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు



**తిరుమలాయపాలెం, ఆగస్టు 28 (మనం న్యూస్) :** ఖమ్మం లో ఆదివారం జరిగిన బీజేపీ బహిరంగ సభతో బిఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటేనని రుజువైందని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు విమర్శించారు. రెండు పార్టీలు ఒకటే నని గుర్తించిన ఖమ్మం జిల్లా ప్రజలు మీటింగ్ కు రాకపోవడంతో ఇతర జిల్లాలు నుంచి జన సమీకరణ చేశారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ సభ పెడితే కనీసం బసులు ఇవ్వని ఆర్టీసీ అమితాషా వస్తే బస్సులు ఇచ్చిందని, దీంతో ఈ రెండు పార్టీలు ఒకటే అని తెలిసిపోయిందన్నారు. కొన్నేళ్లుగా కేసిఆర్ చేసేది అవినీతి మయమని అనడమేకానీ ఒక హోంశాఖ మంత్రి గా కేసిఆర్ పై తీసుకున్న చర్యలు ఏమిటో వివరించలేక పోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు .ఇది రైతు గోస కాదు బీజేపీ గోస లాగా ఉందని, రైతుల గురించి ఏమ్ మాట్లాడారో ఎవరికి అర్థం కాలేదన్నారు. మొత్తానికి బిఆర్ఎస్, బీజేపీ లు ఒకటే అని తెలంగాణ ప్రజలు తెలుసుకున్నారని రాయల నాగేశ్వరరావు చెప్పారు.

# పేకాట రాయులు అరెస్టు



**మధిర, ఆగస్ట్28(మనం న్యూస్):**మధిర మండలం సిరిపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు మధిర రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తో కలిసి ఎస్ఐ ఎండీ. ఉపాతుల్ రఫీ పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఐదు ద్విచక్ర వాహనాలు, 4300 రూపాయలు నగదు, 52 పేకా ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో కానిస్టేబుల్ నాగరాజు, శంకర్, దశరద్ ఉన్నారు.

## కందాళ విజయానికి కృషి చేయాలి

### బిఆర్ఎస్‌లో వర్గ విభేదాలు లేవు : భాష బోయిన వీరన్న



**తిరుమలాయపాలెం, ఆగష్టు 28(మనం న్యూస్) :** పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి రాజకీయాలు అతీతంగా ఏ ఆపద వచ్చిన ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, ఆయనను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాషబోయిన వీరన్న తెలిపారు. ఏ ఆపద వచ్చిన ప్రజలకు చేదోడుగా వాదోడుగా ఉంటూ ఆర్థిక సాయం చేస్తూ విద్యార్థులకు ఉన్నత స్థాయి చదువులకు ఆర్థిక సహాయం, ఉద్యోగం కోసం కోచింగ్ సెంటర్స్ పెట్టి అనునిత్యం సమస్యల పరిష్కారానికి పని చేస్తున్నారని పేర్కొన్నారు. పాలేరు బిఆర్ఎస్ పార్టీ లో ఏలాంటి వర్గ విభేదాలు లేవన్నారు. అందరం కలిసికట్టుగా పని చేసి కందాళలను గెలిపించుకుంటామని తెలిపారు.

## ముస్లిం మైనార్టీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ



**మధిర, ఆగస్ట్28(మనం న్యూస్):** మధిర ఎంపీడీవో కార్యాలయంలో ముస్లిం మైనార్టీ లబ్ధిదారులకు సీఎల్పీ నేత, ఎంఎల్ఏ మల్లు భట్టి విక్రమార్క, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అందించిన ఈ లక్ష రూపాయలతో ఆర్థికంగా అభివృద్ధి సాధించి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఎమ్మెల్యే బట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజల కడుతున్న పన్నులు నుండి సంక్షేమ పథకాల ను అందించవలసిన రాష్ట్ర ప్రభుత్వం 2018 నుండి ముస్లిం మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం లేదని వారు అన్నారు. ముస్లిం మైనార్టీ ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులంతా తగిన వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లతాజయాకర్, ఎంపీపీ మెండెం లలిత, ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, ఎంపీడీవో ఎస్ కే సాలార్ సాహెబ్, తదితర ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు అలవాటు కావద్దు : ఎస్ఐ షాహిన



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 28 (మనంన్యూస్ ) :** మండల పరిధిలో గల అబ్బుగూడెం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలు, యువతతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై షాహినా మాట్లాడుతూ... గ్రామంలో సీసీ కెమెరాలు పెట్టడం వల్ల, నేరాలు తగ్గుతాయని, నేరస్తులను పట్టుకోవడానికి సులభంగా ఉంటుందని, గ్రామంలో యువత చెడు వ్యసనాలకు బానిస అయితే నేరస్తులుగా, దొంగలుగా తయారవుతారని, ముందుగా యువత ఉన్నత శిఖరాన్ని చేరుకోవడానికి దృష్టి పెట్టాలని, మంచి అలవాట్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూరం ప్రమీల, గ్రామస్తులు కొత్తూరు వెంకటేశ్వర్లు,మకరాల లక్ష్మారెడ్డి, అనిల్ రెడ్డి, చెరుకూరు ప్రసాద్, కూరం కృష్ణ, కూరం రాముడు, తుమ్మూరు వెంకటరెడ్డి, రంగారావు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలకు హాజరై ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నాయకులు..



**కరకగూడెం, ఆగస్టు 28 (మనం న్యూస్):** ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేర కరకగూడెం మండలం చొప్పాల గ్రామానికి చెందిన సళ్ళూరి రాంబాబు తమ్ముడు సాల్లూరి వినోద్ ( 26 సంవత్సరాలు) దశదిన కర్మలకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు, 50 కేజీల బియ్యం సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరకగూడెం మండలం బిఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు జాడి రామనాథం, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాయం రాజబాబు, యస్సీ సెల్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొండకర్ల కోటేశ్వర రావు, సీనియర్ నాయకులు చప్పిడి వెంకటేశ్వర్లు, గోగు వెంకట్, సళ్లూరి వెంకటేశ్వర్లు, గోగు శ్రీను, కొండగొర్ల నర్సింహారావు, గోగు సమ్మయ్య, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డంగా దోచుకుంటున్న మెడికల్ షాపులు



**అశ్వారావుపేట టౌన్ ఆగష్టు 27 (మనం న్యూస్ ):** అశ్వారావుపేటలో మెడికల్ షాపులు అడ్డంగా దోచుకుంటున్నాయి. చాలా మంది నిబంధనలు తెలియదేమో కిరాణా షాపులు లాగా మెడికల్ షాపులు కూడా పెట్టుకుంటున్నారు. హోల్సేల్ కి తెచ్చుకొని పెట్టుకోవడం అనుకుంటున్నారు. అది ఒక కిరాణా షాపు కాదు .అసలు మెడికల్ షాపు పెట్టాలంటే మొదటిగా ఉండాల్సినది పి సి ఐ సర్టిఫికెట్. షాపు ఎవరు పెట్టుకుంటున్నారు వాళ్ల పేరు మీద ఉండాలి. ఇక్కడ అలా కాదు ఎవరిదో సర్టిఫికెట్ తీసుకురావచ్చు. షాపులో పెట్టుకోవచ్చు. అసలు ఎటువంటి అర్హత లేని వాళ్ళు కూడా మెడికల్ షాప్స్ నిధులు నిర్వహిస్తున్నారు. ఒక మెడికల్ షాప్ లో పి సి ఐ చేసిన ఒక విద్యార్థి కంపల్సరిగా ఉండాలని ప్రభుత్వం చెబుతుంది . .అసలు జనరిక్ అంటే ఏమిటి ఫార్మా అంటే ఏమిటి.ఫార్మా ( బ్రాండెడ్) తెలుసుకుందాం. ఒక కొత్త మందును కనుక్కోవాలంటే కొన్ని పరిశోధన చేసి మార్కెట్లోకి తీసుకొస్తారు 20 సంవత్సరాలు ఆ మందుకు అన్ని హక్కులు ఫార్మా మెడిసిన్ ఉంటాయి. అలా తయారు చేసిన మందులను బ్రాండెడ్ డ్రగ్ లేదా స్టాండర్డ్ డ్రగ్ అంటారు. ఈ ఎక్కు ఉన్నంతకాలం ఆ కంపెనీ తప్ప బయట ఏ కంపెనీ కూడా ఆ మందును తయారు చేయకూడదు అని అర్థం కానీ ఆ మందును ఎవరైనా తయారు చేసే అమ్మితే శిక్ష పడుతుంది. తయారు చేసిన ముందుకు 20 సంవత్సరాల వరకు వాళ్లకే గుప్తాధిపత్యం ఉంటుంది.ఫార్మా మందులు ఎందుకు అంత ధర ఉంటుంది.ఫార్మా మందు తయారుచేస్తకు కొన్ని పరిశోధనలు ప్రయోగాలు ఉంటాయి. తయారుచేసిన ఖర్చు కంటే ఎక్కువగా ఉంటుంది. వీటికి మాకు చాలా ఖర్చయిందని కంపెనీ బాధిస్తుంది. మొట్టమొదటిసారిగా తయారు చేసిన కంపెనీకి ఆ హక్కులు ఉంటాయని పెట్టిన పెట్టుబడులు సొమ్ములు రాబడతానికి ఆ కంపెనీకి 20 సంవత్సరాలు వరకు అన్ని హక్కులు ఉండేలాగా ప్రభుత్వం నిర్ణయించింది. ఫార్మా కంపెనీ 20 సంవత్సరాలు తరవాత బయట కంపెనీలకు ఆ మందులు తయారు. చేసుకోవచ్చని ప్రభుత్వం చెప్తుంది. ఇది ఫార్మా మందు కి ఇచ్చిన గడువు.కొన్ని ప్రైవేటు సంస్థలు ప్రవేట్ సంస్థ జనరిక్ మందులను తయారుచేస్తాయి ఎటువంటి పరిశోధనలు చేయాల్సిన అవసరం లేదు కాబట్టి ఫార్మా మెడిసిన్స్ కన్నా జనరిక్ మెడిసిన్ 30 నుండి 80% వరకు తక్కువగా ఉంటాయి వాటిపై ముద్రించే ఎమ్మార్పీల కంటే తక్కువ ధరలకే లభిస్తాయి.ఈ జనరిక్ షాప్స్ ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటాయని షాపులు ప్రభుత్వం లైసెన్సులు ఇస్తుంది.కానీ కొంతమంది వ్యాపారస్తులు యజమానులు జనరిక్ మందులు కూడా ఎమ్మార్పీ ధరలకు అమ్ముకుంటున్నారు. అసలు ఒక ఫార్మా కొన్ని ప్రయోగాలు చేస్తాయి కాబట్టి వాటికి ధరలు ఎంఆర్పి లకి అమ్ముకుంటారు అలాగా 20 సంవత్సరాలు దాటాక వచ్చిన మందే ఈ జనరిక్ మందు. ఈ జనరిక్ మందులు 30 నుంచి 80% దాకా లాభం ఉంటుంది దాని మీద ఉన్న ఎమ్మార్పీకి వాళ్లు అమ్మే ధరకు సంబంధం ఉండదు. తెలియని ప్రజల దగ్గర ఇష్టారాజ్యం కింద దోచుకుంటున్నారు. కానీ ఎవరిదో సర్టిఫికెట్ తెచ్చుకొని మెడికల్ షాప్ లైసెన్స్ తెచ్చుకొని మెడిసిన్స్ తెలిసినవాళ్లు షాపులు పెట్టుకొని వాళ్లకి నచ్చిన రేటులకు ఇచ్చిన మందులు పని చేసే పని చేయనివా తెలియని పరిస్థితిలో ఈ మెడికల్ షాప్ యాజమాన్యం ఉంది.

## ప్రభుత్వ భూములపై జాయింట్ సర్వే నిర్వహించాలి



**అశ్వాపురం, ఆగస్టు 28 (మనం న్యూస్) :** అశ్వాపురం మండల పరిధిలోని జగ్గారం రెవిన్యూ లో గల సర్వేనెంబర్ 400, 400/2 లోని ప్రభుత్వ భూములపై జాయింట్ సర్వే నిర్వహించాలని 2019 నుంచి భారతీయ సర్వసమాసం ఆధ్వర్యంలో శాంతియుతంగా పోరాటాలు చేస్తున్నటువంటి క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ స్పందించి జగ్గారం పోడు భూములపై చింతిర్యాలగూడం పోడు భూములపై జాయింట్ సర్వే నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 23 జూన్ 2023 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను అమలు పరచాలని కొత్తగూడెం ఫారెస్ట్ డి ఎఫ్ ఓ మణుగూరు ఎఫ్ డి ఓ కి ఫారెస్ట్ రేంజ్ అశ్వాపురం కి పోడు భూములపై జాయింట్ సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఫారెస్ట్ అధికారులు స్పందించకుండా రెవెన్యూ అధికారులు జాప్యం చేస్తూ మూడు సంవత్సరాల నుంచి 300 మంది పోడు రైతులని ఇబ్బందులు పెడుతున్నారని భద్రాచలం ఐటిడిఏ పిఓ కి దరఖాస్తు చేయగా ఐటిడిఏ పిఓ స్పందించి అశ్వాపురం చింతిర్యాలగూడ పోడు భూములపై జాయింట్ సర్వే చేసి అర్హత కలిగిన పేదలను గుర్తించి వారికి న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.జాతీయ ఎస్టి కమిషన్ న్యూఢిల్లీ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ట్రైబల్ వెల్ఫేర్ కమిషన్ హైదరాబాదు ఇంతమంది అధికారులు ఆదేశాలు ఉన్న సర్వే చేయక పోటాన్ని నిరసిస్తూ పోడు రైతులు గత రెండు రోజుల క్రితం పోడు మీదకి వెళ్లడం జరిగింది.స్పందించిన స్థానిక పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు పోడు సాగుదారులను శాంతింపపరచి అశ్వాపురం ఎమ్మార్వో తో మాట్లాడటం జరిగింది.ఎంఆర్ఓ స్పందిస్తూ మూడు రోజుల్లో సర్వే చేస్తానని అప్పుడు వరకు ఆగాలని కోరడం జరిగింది. అదే క్రమంలో అశ్వాపురం మండలంలోని ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు సర్వేనెంబర్ 190 లో గల ప్రభుత్వ భూమిపై సర్వే నిర్వహించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఊకె చిట్టెమ్మ సాయి ప్రవీణ్ పరడ బోయిన సోమలింగం కంబాల వెంకన్న వీరితో పాటు సుమారు 350 మంది ఈరోజు ఎమ్ ఆర్ ఓ కార్యాలయంలో కలిశారు.

## ప్రజలను మోసం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం..

### టిడిపి ఎస్టి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందా మధు



**కరకగూడెం, ఆగస్టు 28 (మనం న్యూస్):** బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు అమలు చేయలేదని వాటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కరకగూడెం మండలం తహసిల్దార్ కి టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందా మధు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి అందర్నీ మోసం చేశారని ఇచ్చిన హామీలైన దళితులకు మూడు ఎకరాల భూమి, కేజీ టు పీజీ ఉచిత విద్య , నిరుద్యోగ భృతి, 26 లక్షల మెట్రిక్ టన్నుల ఉచిత ఎరువుల హామీ, పేదవాడి ఇంటికల 5 లక్షల రూపాయల వరకు డబల్ బెడ్ రూమ్ హామీ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఇచ్చినటువంటి ఈ హామీలు ఒకటి అమలు చేయలేదని వాటిని అమలు చేసి మీరు ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది రాములు, కొమరం రాంబాబు, అశోక్, రమేష్, పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

### డిసిసి అధ్యక్షులు , ఎంఎల్‌ఏ పొదెం వీరయ్య

**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 28(మనం న్యూస్ ):** రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ పేర్కొన్నారు. అశ్వారావుపేట లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మాట్లాడుతూ అధికారంలో రావడానికి ప్రధాన కారణం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ ఇచ్చిన డిక్లరేషన్‌నే కారణమన్నారు. కేసీఆర్ పాలనతో తెలంగాణ రాష్ట్రం భ్రష్టుపట్టి పోయిందన్నారు. ఏ ఒక్క రంగంలో కేసీఆర్ విజయం సాధించలేదని, చేతిలో బెల్లం పెట్టి మోచేతి దగ్గర ఆశ చూపించనట్టే చేశారని అన్నారు. దళిత బంధు పథకంలో అంతే చేశారు.. పోడు పుస్తకాల్లో కేసీఆర్ కనీసం సరిహద్దులు ఇవ్వలేదు. సర్వే నెంబర్ లేదు. ఏదో ఇవ్వలేదు అనకుండా మొక్కుబడికి మాత్రమే ఇచ్చారని విమర్శించారు. ఈ రాష్ట్రంలో ఎన్టీఆర్ రామారావు కన్నా గొప్పవాడు ఎవడు లేడు..అటువంటి ఎన్టీ రామారావు నే ఒకసారి మాత్రమే అధికారం ఇచ్చారు. .వామ పక్ష పార్టీలను మునుగోడు లో వాడుకొని వదిలేసిన ఘనుడు కేసీఆర్ అని చెప్పక తప్పదన్నారు. టిఆర్ఎస్ పార్టీ టికిట్స్ ఇచ్చిన నాడు కమ్యూనిస్టు ల కు న్యాయం చేయలేదు...భద్రాద్రి జిల్లాలో 5 స్థానానాలకు 5 స్థానాలు గెలుస్తాం..జిల్లాలో అభివృద్ధి చేసిన నాయకుడు తుమ్మల. అటువంటి తుమ్మల కాంగ్రెస్ పార్టీ లోకి వస్తే జిల్లా అధ్యక్షుడు గా ముందే నేనే ఆహ్వానం పలుకుతానన్నారు. పొంగులేటి పై గతంలో తాటి వెంకటేశ్వర్లు చేసిన వ్యాఖ్యలను తప్పు బట్టారు.

## గృహలక్ష్మి పథకం ప్రతి నిరుపేద కుటుంబానికి అందించాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు సరెళ్ళ నరేష్



**భద్రాచలం,ఆగస్టు 28 (మనం న్యూస్):** భద్రాచలం నియోజకవర్గంలో గృహలక్ష్మి పథకం అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి వర్తింపజేయాలని భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. భద్రాచలం బిఆర్ఎస్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం భద్రాచలంలో ఒక వర్గం ప్రజలకు మాత్రమే వర్తింపజేయడం వల్ల, ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతర నిరుపేద ప్రజలకు తీవ్ర నిరాశను కలిగిస్తుందని ప్రశ్నించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హత కలిగి,తెల్ల రేషన్ కార్డ్ ఉన్న అన్ని వర్గాల నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. గృహలక్ష్మి పథకాన్ని కొందరికే వర్తించేలా బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అని విమర్శించారు. ఇప్పటికే భద్రాచల ప్రజలను అన్ని రకాలుగా మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, పథకాల పేరుతో మరొకసారి మోసం చేస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

## రవి పార్థివదేహానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు..



**కరకగూడెం, ఆగస్టు 28 (మనం న్యూస్):** కరకగూడెం మండలంలోని వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలో పాపాయిగూడెం గ్రామానికి చెందిన పోలెబోయిన రవి(ప్రైవేట్ హెల్పర్) అనారోగ్యానికి గురై, భద్రాచలం ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ మరణించారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించారు.రవి భౌతికకాయంపై పుష్పం గుచ్చం ఉంచి నివాళులర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి,ధైర్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల సోమయ్య,అత్మ కమిటీ డైరెక్టర్ కొంపెల్లి పెద్దరామలింగం,స్థానిక సర్పంచు పోలెబోయిన పాపమ్మ,వివిధ గ్రామాల సర్పంచులు పాయం నర్సింహారావు,ఇర్ప విజయ్ కుమార్,కుంజ వసంతరావు,బత్తిని నరసింహారావు,కొమరం విశ్వనాథం,మండల యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వైద్య శిబిరానికి విశేష స్పందన

### ముఖ్యఅతిథిగా డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్



**మణుగూరు,ఆగస్టు 28 (మనం న్యూస్) :** సింగరేణి సేవ సమితి, సింగరేణి వైద్య ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పరిధిలోని తీర్లపురం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాటశాల నందు సోమవారం నాడు సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించబడినది.ఈ శిభిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల పరిసర ప్రాంతాల గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో భాగంగా తిర్లపురం నందు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసి మొత్తం 180 మంది వైద్య సేవలు అందుకోవడం ఎంతో సంతృప్తినిచ్చింది. ఈ వైద్య శిభీరంలో సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించబడే వైద్య శిభిరాలను పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగపర్చుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవలసినదిగా తెలియజేయడమైనది. అనంతరం సింగరేణి ఏరియా హాస్పిటల్ వైద్యులు వెంకట రమణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎంతగానో ప్రబలుతున్నాయి. వాటి నుంచి కాపాడుకోవడానికి గాను ప్రజలందరు ఇంటా బయట పరిశుభ్రతను పాటించాలి. ఏదైనా ఆహారం తీసుకున్న ప్రతి సారి తప్పనిసరిగా చేతులను శుభ్రపర్చుకోవాలి. టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వంటి విష జ్వరాలు దోమల వల్ల సోకుతాయి కాబట్టి ఇంటి పరిసరాల్లో పూల కుండీల్లో, మురికి కాలువల్లో నీరు నిలువ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. కాచి వడబోసిన నీటిని తాగాలి, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత తప్పక పాటిస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి పర్యావరణ అధికారి జే శ్రీనివాస రావు, తిర్లపురం గ్రామ సర్పంచ్ పాయం కామరాజు, ఎంపిటిసి లక్ష్మయ్య , సింగరేణి ఆసుపత్రి మహిళా డాక్టర్ స్పందన, తీర్లపురం వార్డ్ మెంబర్లు తాటి శ్యామల, సుజాత, గ్రామ పెద్దలు మానది వెంకటయ్య, నిమ్మల భాస్కర్, పాఠశాల ప్రధానోపాధయురాలు ధనలక్ష్మి, సింగరేణి ఆసుపత్రి స్టాఫ్ నర్స్ ఈ వనజ, సంబంధిత సిబ్బంది శ్రీకాంత్, విజయ్ కుమార్, ఆశ వర్కర్ సీత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన ఎక్స్ లెంట్ విద్యార్థులు

### దేశానికి వెన్నెముక రైతు



**మణుగూరు, ఆగస్టు 28 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు రైతన్నల శ్రమ, కష్టం విద్యార్థులు స్వయంగా గుర్తించి, తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో మణుగూరులోని ఎక్స్ లెంట్ విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర పర్యటనను నిర్వహించారు. ఇందులో భాగంగా వారు పట్టణానికి దగ్గర గల అమ్మగారి పల్లి గ్రామంలోని ని పంటపొలాలను సందర్శించారు. విద్యార్థులు రైతు నేషాధారణ లో స్వయంగా పొలం పనులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ యూసఫ షరీఫ్ , కరస్పాండెంట్ ఆ ఖాదర్ సర్ , డైరక్టర్ యాకుబ్ షెరీఫ్ , ప్రిన్సిపల్ సమియ నయ్యర్ మేడం గారు, ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.పాఠశాల చైర్ పర్సన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ, రైతు పుజే చం మన కడుపులు నింపడం కోసం రైతు పడే కష్టం. వర్ణనాతీతం అనీ, అటువంటి రైతు నిరాధరణకు గురి అవుతున్నారని తెలిపారు. అప్పుల బాధతో రైతన్నల ఆత్మహత్యలు చేసుకోవడం శోచనీయం అని పేర్కొన్నారు. విద్యార్థులు రైతుల కష్టాన్ని గుర్తించి, వారిని గౌరవించాలని తెలిపారు. ప్రిన్సిపల్ సమియ నయ్యర్ మేడం మాట్లాడుతూ ప్రతి ని రోజా మునం తిని అన్నం మెతుకు రైతన్నల శ్రమ దాగి ఉందని, అటువంటి ఆహారాన్ని వృధా చేయకూడదని విద్యార్థులకు తెలిపారు. అంతకాకుండా నేడు ప్రతి ఒక్క డాక్టర్, ఇంజనీర్, కాలక్టర్ అవ్వాలన్న లక్ష్యాలను ఎంచుకుంటున్నారు తప్ప రైతుగా బ్రతకడానికి ఎవరూ ఆసక్తి చూపడం లేదని తెలిపారు. ఇది ఇలాగే కొనసాగిత వ్యవసాయం చేయండి. ప్రశ్నార్ధ ఆహార ధాన్యాల ఉత్పత్తి ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు. దీని గురించి భావి తరాలు ఆలోచించాలని అన్నారు.



## బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే కందాళ శంకుస్థాపన

**నేలకొండపల్లి, ఆగష్టు 28(మనం న్యూస్):** మండలంలో 1 కోటి 50 లక్షల తో నిర్మించే మంద్రాజ్ పల్లి – మంద్రాజ్ పల్లి తండా బి.టి రోడ్డుకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం,గ్రంథాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నెల్లూరు అనురాధ .సి డి సి చైర్మన్ నెల్లూరు లీల ప్రసాద్. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి .ఎంపీపీ వజ్రా రమ్య .నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నంబూరు శాంత. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య నాయకులు వజ్జ శీను తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ స్పెషల్ డ్రైవ్ అడ్మిషన్లకు చివరి తేదీ సెప్టెంబర్4

**నేలకొండపల్లి, ఆగష్టు 28(మనం న్యూస్) :** నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడానికి దోస్త్ స్పెషల్ డ్రైవ్ అడ్మిషన్లకు చివరి తేదీ సెప్టెంబర్ 4 అని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎన్. మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు.స్పెషల్ డ్రైవ్ ఫేజ్ లో అడ్మిషన్లు పొందగోరు విద్యార్థులు ఈనెల 28 నుండి సెప్టెంబర్ 4 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. బిఏ ఇంగ్లీష్ మీడియంలో 34, తెలుగు మీడియంలో 51, బీకాం (కంప్యూటర్) 40, బీఎస్సి లైఫ్ సైన్స్ లో 39, బీఎస్సి ఫిజికల్ సైన్స్ లో 52 సీట్లు ఉన్నాయన్నారు.కావున ఇప్పటివరకు డిగ్రీలో సీటు పొందనివారు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు కళాశాలలో సంప్రదించగలరు లేదా 9866462616 నంబరుకు చేయగలరని కోరారు.

# విద్యార్థులకు సానిటరీ కిట్స్ పంపిణీ

**మణుగూరు, ఆగస్టు 28 (మనం న్యూస్) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు నందు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ అధ్యక్షతన డిగ్రీ మరియు జూనియర్




కళాశాలల విద్యార్థులకు 700 రూపాయల విలువైన సానిటరీ కిట్ పంపిణీ రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం ఆర్ ఐ డి 3150 ఆధ్వర్యంలో నిర్వహించారు రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం ఆర్ ఐ డి 3150 గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు సానిటరీ కిట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరియన్ మహేష్ పవార్, రోటరియన్ ప్రకాష్ సుతార్, రోటరియన్ సీమ సుతార్, రోటరియన్ జానక్ సుతార్, రోటరియన్ ఎం రమేష్ బాబు, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్, కళాశాల అధ్యాపకులు కారం శిరీష, ఎస్ సువర్ణ పాల్గొన్నారు.

# ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన ఆత్మ కమిటీ చైర్మన్

**బూర్గంపహాడ్, ఆగస్టు 28 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజకుమార్ ను ఆత్మ కమిటీ చైర్మన్ లకావత్ వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి పినపాక



నియోజకవర్గం అధ్యక్షులు భూక్య ప్రసాద్, నియోజవర్గ ఇంచార్జ్ ధరావత్ నాగరాజు, అంజనాపురం గ్రామ పెద్దలు తేజావత్ శంకర్ నాయక్,తేజావత్ రామ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ స్కూల్ పిల్లలకు వెంటనే యూనిఫామ్ అందించాలి

## మిడ్ డే మీల్స్ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**భద్రాచలం,ఆగస్టు 28 (మనం న్యూస్ ):** ఎంపీ కాలనీ ప్రైమరీ స్కూల్ నందు చదువుతున్న పిల్లలకు వెంటనే యూనిఫామ్ అందించాలని, మిడ్ డే మీల్స్ వర్కర్స్ కు చెల్లించాల్సిన బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి



గడ్డం స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఎం జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని సమస్యలపై వారు సర్వే చేశారు.ఈ సందర్భంగా మిడ్ డే మీల్స్ వర్కర్స్ కు గత మూడు నెలలుగా బిల్లులు చెల్లించడం లేదని అందువల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు సర్వే బృందానికి తమ గోడు వెళ్ళబుచుకున్నారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడగా బిల్లులు సబ్మిట్ చేశామని బడ్జెట్ కూడా రిలీజ్ అయిందని రెండు మూడు రోజుల్లో బిల్లులు వస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జోన్ కన్వీనర్ డి.సీతాలక్ష్మి పార్టీ శాఖ కార్యదర్శులు డి రామకృష్ణ, అన్నపూర్ణ, కనక శ్రీ, పాల్గొన్నారు.

# నలుగురు గంజాయి నిందితుల అరెస్టు

## 2.80 లక్షల గంజాయి పట్టివేత

**భద్రాచలం, ఆగస్టు 28(మనం న్యూస్) :** భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఉత్తర్వుల మేరకు, భద్రాచలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద ఎస్ఐలు మధు ప్రసాద్ ,విజయలక్ష్మి పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా, హైదరాబాదుకు



చెందిన ఇద్దరు ఎండీ.ఇమ్రాన్,చాదరాశి పల్లి తేజ అదేవిధంగా విజయవాడకు చెందిన ఇద్దరు బంతి కుమార్ మణికంఠ, భీమ్ రెడ్డి ,వంశీ రామకృష్ణారెడ్డి లు రెండు ద్విచక్ర వాహనాలపై 14 కిలోల గంజాయినీ ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలోనీ సీలేరు గ్రామ పరిసర ప్రాంతాలలో కొనుగోలు చేసి హైదరాబాద్ , విజయవాడ లో అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. గంజాయి విలువ రూ 2.80 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి నల్గురు నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగింది.

# 31 నుంచి సమ్మె బాటలో నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బంది

## – స్వీపర్ నుంచి స్టాఫ్ నర్స్ వరకు సమ్మె – మూత పడనున్న ఆరోగ్య కేంద్రాలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 28 (మనం ప్రతినిధి):** 31 నుండి సమ్మె బాటలో నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బంది వెళ్లనున్నట్లు ఏఐటీయూసీ భద్రాద్రి కొత్తగూడం జిల్లా ప్రెసిడెంట్ ప్రసాద్ తెలిపారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి, అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా, జిల్లా ఏఐటీయూసీ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, 16 ఏళ్లుగా నేషనల్ హెల్త్ మిషన్ లో వివిధ కేటగిరిలలో స్టాఫ్ నర్స్, ఎల్టి, పార్మాసిస్టు .డేటా ఎంట్రీ ఆపరేటర్స్ , స్వీపర్లు ,శానిటేషన్ సిబ్బంది, చాలీ చాలని వేతనాలతో పని చేస్తున్నారని నేటికీ ప్రభుత్వం రెగ్యులర్ చేయక పోవటం శోచనీయమని అన్నారు. ఈ నెల 31నుంచి నేషనల్ హెల్త్ మిషన్ అల్ కేడర్ల ఉద్యోగులు సమ్మె బాట పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి సమ్మె నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమమం లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు కె జమలయ్య, మల్లికార్జున్, సునీత, వీ. శ్రీనివాసరావు, జి.శ్రీనివాస్, ప్.పావని, అజమాత్, ఎం. సంగీత, పీ.ప్రశాంత్, కే. సౌందర్య, ట్.సుమలత, జీ.లక్ష్మి, రాములమ్మ, శేషమ్మ, జి.వెంకటేశ్వర, పెద్దమ్మ, చ.సునీత, ఎం.జ్యోతి, ఆర్.లత, ఎం.స్ఫూర్తి కుమారి, ఎం.స్పందన, బి.దిలీప్, జ్.సుధాకర్, డీ.సరిత, జి.శ్యామల, స్.రాధమ్మ, జి.సరళకుమారి, కే.యాకుబ్ రెడ్డి, న.శ్రీనివాసరావు, బి.లక్సమం, బి.ద్వారకానాద్, ట్.లక్ష్మి, బి.లలిత, బి.సుమతి, ఎం.మేరీ, కే.అచ్చమ్మ, డీ.వీరన్న, కే.నాగమణి, డ్.సంధ్యారాణి పాల్గొన్నారు.



# యాతాకుల వెంకటేశ్వర్లు దశ దిన కర్మ పాల్గొన్న రాయల

**నేలకొండపల్లి, ఆగష్టు 28(మనం న్యూస్) :** నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన యాతాకుల వెంకటేశ్వర్లు దశ దిన కర్మ కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పాల్గొని వారి



చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి నాగరాజు .జెర్రిపోతుల అంజని. ఎడవల్లి నాగరాజు .శ్రీకాంత్ .శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన కోట విజయశాంతి వెంకట కృష్ణ దంపతులు

**మధిర,ఆగస్ట్ 28(మనం న్యూస్ ):** మండల పరిధిలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ భారీ సభలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బట్టి విక్రమార్క సమక్షంలో దెందుకూరు సర్పంచ్ కోట



వెంకటకృష్ణ విజయశాంతి దంపతులు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ కో– కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. వీరితోపాటుగా నియోజకవర్గంలోని వివిధ పార్టీల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీ లో చేరారు. నియోజకవర్గం లోని చేరికల పరంపర కొనసాగుతుందని ఈ సభను చూసిన రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# తక్కెలపాడు టిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షుడు కూరపాటి రమేష్ కాంగ్రెస్ తీర్థం

**ఎర్రుపాలెం, ఆగస్టు 28(మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం తక్కెలపాడు గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కూరపాటి రమేష్ ,ఎంపీటీసీ, కూరపాటి శారద పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.





# పాల్వంచ రోడ్డులో రెండో ఏఎన్ఎంల భారీ రాస్తారోకో

## – క్రమబద్ధీకరణ హామీని అమలు చేయాలనీ డిమాండ్

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 28 (మనం ప్రతినిధి):** గత 13 రోజులుగా సమస్యలు పరిష్కారం చెయ్యాలని సమ్మె చేస్తున్న ఏఎన్ఏంలు ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కలెక్టర్ కార్యాలయం ముందు పాల్వంచ రోడ్డులో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు ప్రభుత్వం స్పందించి చర్చల ద్వారా ఎఎన్ఎంల న్యాయమైన సమస్యలు నోటిఫికేషన్ రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులు గా క్రమబద్ధీకరించేవరకు పోరాడుతామని అన్నారు. అవసరమైతే ప్రజా ఆరోగ్య శాఖ లోని అన్ని శాఖల ఉద్యోగులతో పోరాట వేదిక ద్వారా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అయన తెలిపారు. మంత్రి హరీష్ రావు నిర్లక్ష్యంగా ఉండటం వలన ప్రజా ఆరోగ్య సేవలకు ఆటంకం జరుగుతున్నా, దున్నపోతు నిద్రలో మంత్రి ఉండటం నిర్లక్ష్యంగా కనిపిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు కంచర్ల జమలయ్య, వేల్పుల మల్లికార్జున్, ఏఎన్ఏంల యూనియన్ జిల్లా అధ్యక్షులు సజ్జు బేగం, కార్యదర్శి ప్రియాంక, నాయకులు అరుణ, పార్వతి, సుమలత, పుష్ప, రాములమ్మ, సంధ్యారాణి, విరమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యల

**(మొదటి పేజీ తరువాయి)**

ఇబ్బందుల వల్ల కుటుంబ పోషణ చాలా కష్టంగా కొనసాగుతున్నదని పేర్కొంటూ తనకు బిసి రుణం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు కొరకు బిసి సంక్షేమ అధికారికి ఎండార్స్ చేశారు . చర్ల మండలం , కుదునూరు గ్రామానికి చెందిన కె . వెంకటరత్నం కుదునూరు పరిధిలోని సర్వే నెం . 74 / 4 ఆ 0.3480 సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో కోల్పోయానని , నా పేరుకు బదులుగా తన అన్న వెంకన్న పేరు వ్రాయుట వలన తనకు పరిహారం అందలేదని పేర్కొంటూ విచారణ నిర్వహించి తనకు పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని చేసిన దరఖాస్తును తగు చర్యలు నిమిత్తం ఆర్డీఓ , భద్రాచలంనకు ఎండార్స్ చేశారు . లక్ష్మీదేవిపల్లి మండలం , హరియాతండాకు చెందిన ధరావత్ వెంకటేష్ తాను బికాం , బిఈడి చదివియున్నానని , ఏదేని శాఖలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగ అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం జిల్లా ఎంప్లాయ్మెంట్ అధికారికి ఎండార్స్ చేశారు . ఇల్లందు మండలం , రాఘబోయినగూడెం గ్రామానికి చెందిన ఆమోసు తనకు 26 / ఆలో 4.35 కుంటల భూమి కలదని , ఇదివరకు పట్టా కలిగి ఉన్నానని , తనకు నూతన పట్టాదారు పాసుపుస్తకం ఇప్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఆర్డీఓకు ఎండార్స్ చేశారు . ఎస్.బాలక్రిష్ణ రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని , టెంట్ హౌస్ పెట్టుకుని జీవనం సాగించడానికి దళితబంధు మంజూరు చేపించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు నిమిత్తం ఎస్సీ కార్పోరేషన్ ఈడికి ఎండార్స్ చేశారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు , డిఆర్డిఓ మధుసూదన్రాజు , అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసీ కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలందాలి



**భద్రాచలం, ఆగస్టు 28( మనం న్యూస్)**: ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.సోమవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించారు. గిరిజన దర్బార్లో ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం, స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం, గిరిజన గ్రామాలలో కరెంటు సౌకర్యం , గురుకులం పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాల,గురుకులం పాఠశాల సీట్ల మార్పిడి , ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో చేరడానికి శిక్షణలు ఇప్పించుట , దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం, పోడు భూములకు పట్టాలు ఇప్పించుట,ఆన్లైన్లో పొందుపరచుట , రైతుబంధు రుణం ఇప్పించుట ,ఇతర ఆర్థిక ప్రయోజనాలకు గిరిజనులు అర్జీలు సమర్పించారనీ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ ఇన్చార్జి ఆర్సిఓ గురుకులం డేవిడ్ రాజ్, ఏవోభీమ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ,ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్.ఓ సురేష్ బాబు, ఉద్యానవనాధికారి అశోక్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏపీఓ పవర్ మునీర్ భాష, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, హే చ్ ఈ ఓ దుర్గయ్య, జేడీఎం హరికృష్ణ ,సిబ్బంది వెంకటేశ్వర్లు, సుగుణ, మణికుమారి, స్వాతి, వరలక్ష్మి, చంటి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి: టిడిపి



**భద్రాచలం, ఆగస్టు 28( మనం న్యూస్)**: కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీస్ లో సూపరింటెండెంట్ రమేష్ కి భద్రాచలం తెలుగుదేశం నాయకులు సోమవారం వినతిపత్రం అందచేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని, ముఖ్యంగా దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూములు, దళిత బంధు,బీసీలకు,మైనార్టీలకు ఆర్థిక సాయం అలాగే భద్రాచలం డివిజన్ ని పూర్తిగా విస్మరించిందని, భద్రాచల రామాలయ అభివృద్ధికి ఇస్తున్న 100 కోట్లు అలాగే భద్రాచలం అభివృద్ధికి ఇస్తానన్న 1000 కోట్లు నేటి వరకు వంద రూపాయలు కూడా ఇవ్వలేదని తక్షణమే ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వినతి పత్రంలో సూచించారు. ఈ కార్యక్రమంలో కొడాలి శ్రీనివాస్, ఖమ్మం పాటి సురేష్ కుమార్, కుంచాల రాజారాం,అభినేని శ్రీనివాసరావు,కొడాలి చంటి, లాయర్లు రవితేజ,రామకృష్ణ ,పసుపులేటి రాంబాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ పాలనకు చరమగీతం పాడుదాం...

**(మొదటి పేజీ తరువాయి)**



బోనకల్ మండలాలకు చెందిన వారని కాంగ్రెస్పార్టీ రాష్ట్ర ప్రచారకమిటి కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి భట్టివిక్రమార్కల సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పుకున్నారు. ఈసందర్భంగా జరిగిన సభలో భట్టివిక్రమార్క మాట్లాడుతూ దేశంలో కార్పోరేట్ శక్తులు, రాష్ట్రంలో బిఆర్ఎస్కు చెందిన బడానేతలు, పెత్తందార్లు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రం 5లక్షల అప్పుల్లో కూరుకుపోయిందని, 9 ఏళ్ళ బడ్జెట్ నిధులు ఏమయ్యాయో తెలియని విధంగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి అంశాల పరిస్థితి ఉందన్నారు. కెసిఆర్ అబద్దపు మాయమాటలను నమ్మే పరిస్థితి లేదన్నారు. ప్రజలకు వారి ఆకాంక్షలను నెరవేర్చే పార్టీ, వారికి సంక్షేమ, అభివృద్ధిని, సంపదను ప్రజలకు పంచే పార్టీ కాంగ్రెస్ అనేది స్పష్టమైందన్నారు. అవసరం కోసం ఏదైనా చేస్తాడని, పచ్చిమోసకారిగా ఇటీవల వామపక్ష సోదరులు ఓ పక్క చీకొట్టగా, నీ భ్రమలో ఉండి నీ మోసపు మాటలు తో ద్రోహానికి గురైన జిల్లా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా కెసిఆర్ వైఖరిని విమర్శించడం జరిగిందన్నారు . రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అందరికి న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్పార్టీ శ్రేణులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాకముందు కెసిఆర్ కుటుంబానికి ఉన్న ఆస్తులెన్ని, ఇప్పుడు ఏవ్యాపార్థాలు: చేసారని లక్షలకోట్లు సంపాదించారని, ప్రజలను తొమ్మిదిన్నరేళ్ళుగా మాయమాటలతో మోసం చేస్తూ వస్తున్న కల్వకుంట్ల కుటుంబానికి మనమందరం చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందనుకు ప్రచారకమిటి కో-కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ బిజెపితో కలిసి పనిచేస్తున్నదనేందుకు ఖమ్మంలో జరిగిన బిజెపి సభే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సంక్షేమ పథకాలు డిక్లరేషన్ను ప్రకటిస్తుంటే బిఆర్ఎస్ నేతల్లో సిఎం కెసిఆర్ కి ఓటమి భయం పట్టుకున్నదని, సాధ్యంకాని హామీలంటూ విమర్శలు చేస్తూ పబ్బంగడుపుకుంటున్నారని విమర్శించారు. కెసిఆర్ 9ఏళ్లకాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక అబద్దాల తో ప్రజలను మభ్యపెడుతూ పాలన చేసాడని, ఇప్పుడు ఆయన మాటలను నమ్మే పరిస్థితి పోయిందని, ప్రజలు కెసిఆర్ గారడి మాటలు తెలుసుకుని ఇంకా ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యే విధంగా తీర్పును ఇవ్వనున్నారని అన్నారు. .

నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో, రాష్ట్రంలో కాంగ్రెస్పార్టీ అభ్యర్థుల గెలుపుకు పాత కొత్త శ్రేణులు సమన్వయంతో కలిసి పని చేయాలని కోరారు. ఏదైనా సమస్య ఉంటే నాకు కానీ పెద్దలు భట్టివిక్రమార్క కు గాని స్వయంగా కలిసి కానీ ఫోన్ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున మూడు మండలాల నుండి చేరికలు జరుగగా, తొలిసారి మధిర నియోజకవర్గంలోకి వచ్చిన పొంగులేటి కి గజామాల తో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున ఘనస్వాగతాన్ని పలికారు. భారీ మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. మధిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్న పొంగులేటి శ్రీనివాస రెడ్డికి భట్టివిక్రమార్క సాదరంగా స్వాగతం పలకడంతో కాంగ్రెస్ కొత్త పాత కార్యకర్తలు నాయకుల్లో జోష్ కనిపించింది. సూరం శెట్టి కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మదిర నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కోటా రాంబాబు సీనియర్ నాయకులు ఐ లూరు వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, సీనియర్ జిల్లా నాయకుడు రాయల నాగేశ్వరరావు. మూడు మండలాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఇల్లందు బస్ డిపో...

**(మొదటి పేజీ తరువాయి)**

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలబెట్టుకున్నారన్నారు.. ఇల్లందు నియోజకవర్గానికి ఎందరో ఎమ్మెల్యేలు వచ్చారు పోయారు కానీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ మాత్రం ఇల్లందు నియోజకవర్గ ప్రజల మనసులో స్థిరస్థాయిగా నిలిచిపోతారని అందుకు చిరునామా ఈ బస్ డిపో అని అభిప్రాయపడ్డారు. తీరని కలగా ఉన్న బస్ డిపో కలనీ సాకారం చేసిన ఘనత ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కు దక్కుతుందని బస్ డిపో కోసం అనేక పర్యాయాలు తమ దృష్టికి తీసుకు వచ్చారని ఈరోజు కూడా బస్ డిపో నందు అంతర్గత రోడ్డు కొరకు 20 లక్షల రూపాయలు మంజూరు చేయవలసిందిగా వినతిపత్రం అందించాలని అహర్నిశలు ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కొరకే ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్ కృషి చేస్తున్నారని మంత్రి పువ్వాడ అజయ్ కువమార్ అభిప్రాయపడ్డారు.. బిజెపి కాంగ్రెస్ పాలనలో సమైక్య రాష్ట్రంలో ఇల్లందు ప్రాంతం ఎంతో వెనుకబడి ఉందని బి ఆర్ ఎస్ పార్టీ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నేడు ఇల్లందు నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని అభివృద్ధిలో భాగంగానే రోడ్డు విస్తరణ పనులు జరిగాయని సెంట్రల్ లైటింగ్ రోడ్డు డివైడర్ పనులతో పాటు తీరని కలగా ఉన్న చిరకాల వాంఛ బస్ డిపో నిర్మాణం కూడా జరిగిందని ఆయన అన్నారు..అనంతరం ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల ఇల్లందు నియోజకవర్గ ప్రజల తీరని చిలకాల వాంఛ బస్ డిపో నిర్మాణానికి కృషి చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్కి ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాదు అడిగిన వెంటనే ఎప్పటికప్పుడు ఇల్లందు నియోజకవర్గానికి నిధుల వరద కురిపించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి పాదాభివందనాలు తెలియజేశారు. ఈనాడు ఎంతో సంతోషించాల్సిన రోజు అని ఈ ఒక్కరోజు ఇల్లందు నియోజకవర్గ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ సంస్థ పై ఇల్లందు పేరుని చూస్తుంటే చెప్పరాని ఆనందం ఉందని,ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు.. రాత్రి వేళలో దూర ప్రాంతాలకు తరలి వెళ్లాలంటే ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని నేటితో ఆ సమస్యకు తీరబడిందని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆనందం వ్యక్తం చేశారు. ఇల్లందు ప్రజలకు బస్ డిపోని కానుకగా అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ కి ఎమ్మెల్యే హరి ప్రియ నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు..అనంతరం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత మాట్లాడుతూ..మొదటగా ఇల్లందు నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ఇల్లందు నియోజకవర్గ రూపురేఖలు మార్చి మరో మారు ఇల్లందు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ చే ప్రకటించబడ్డ హరిప్రియ నాయక్ కి మంత్రి కేటీఆర్ అభినందనలు తెలిపారు. నేడు ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ చేస్తున్న అభివృద్ధిని చూస్తుంటే రెండు కళ్ళు సరిపోవటం లేదని ఎప్పటికప్పుడు ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఇల్లందు నియోజకవర్గ సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే నిధులను మంజూరు చేపించి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ని ఎంపీ మాలోతు కవిత అభినందించారు.. నాడు సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం ఎంతో వెనుకబడి ఉందని, నేడు అందుకు భిన్నంగా స్వరాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎంపీ మాలోత్ కవిత అన్నారు. ఈనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక రసకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుబంధు రైతు బీమా దళిత బంధు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కేసిఆర్ కిట్ వంటి వినూత్న పథకాలతో దేశానికి తెలంగాణ రాష్ట్రం మారిందని తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఏ పథకం కూడా కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో అమలవడం లేదని ఎంపీ మాలోత్ కవిత అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి, జనరల్ సెక్రటరీ పరుచూరి వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది...

# గడువులోగా ప్రగతి సాధిస్తాం... : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ఆగస్టు,28(మనం ప్రతినిధి):** గడువులోగా ప్రగతి సాధిస్తామని జిల్లా కలెక్టర్ శశాంక నివేదించారు.సోమవారం ఐ.డి.ఓ.సి. లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హరితహారం, ఆసరా పెన్షన్లు, రెండవ విడత గొర్రెల పంపిణీ, మైనార్టీ సంక్షేమ పథకం, గృహాలక్ష్మి, రెండవ విడత దళిత బంధు, సాంఘిక సంక్షేమ ఇండ్ల స్థలాల పంపిణీ, జి.ఓ.59 క్రమబద్ధీకరణ, జి.ఓ.84 నోటరీ స్టాంప్ పేపర్ల క్రమబద్ధీకరణ వంటి పలు కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ లతో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్ తో కలిసి కలెక్టర్ తెలియ జేస్తూ...జిల్లాలో ఈనెల 26వ తేదీన స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా కోటిమొక్కలను నాటే కార్యక్రమం చేపట్టి అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గూడూరు మండలం అప్పరాజుపల్లి అటవీ క్షేత్రంలోని జన్నాయకుల గూడెంలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం తో విస్తృతంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు.ప్రభుత్వ ఉత్తర్వులు 59 క్రింద క్రమబద్ధీకరణ కు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఆసరా పెన్షన్లు, రెండవ విడత గొర్రెల పంపిణీ, లబ్ధిదారుల ప్రక్రియ పూర్తి అయిన చోట పంపిణీ జరుగుతున్నదన్నారు.గృహాలక్ష్మి దరఖాస్తుల పరిశీలన జరుగుతున్నదని, రెండవ విడత దళితబంధు కొరకు నియోజక వర్గం వారీగా 1100 మంది లబ్ధిదారులను ప్రజాప్రతినిధుల సహకారంతో ఎంపిక చేస్తున్నామన్నారు.కారుణ్య నియామకాలను పూర్తి చేశామని, జూనియర్ పంచాయతీ సెక్రటరీ లు 248 మంది లలో 29 మంది మాత్రమే వివిధ కారణాలతో మిగిలిపోయారని, వారిలో కూడా 14మందికి వేగవంతంగా పూర్తి చేస్తామన్నారు. వివిధ కేసులలో ఉన్న వారిని పరిశీలించవలసి ఉందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పి సి.ఈ.ఓ. రమాదేవి, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, మహబూబాబాద్, తొర్రుర్ ఆర్డీఓ లు అలివేలు, నరసింహారావు, బి.సి.సంక్షేమ అధికారి నర్సింహ స్వామి, ఎస్సి కార్పొరేషన్ ఈడి బాలరాజు, షెడ్యూల్ సంక్షేమాధికారి సన్యాసయ్య, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్, హౌసింగ్ అధికారి సదానందం, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో శాస్త్ర వేత్తలు చేసిన కృషి అభినందనీయం

## చంద్రయాన్-3 ఎగ్జిబిషన్ కార్యక్రమం

## వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపెల్లి రమేష్



**తొర్రూర్ ఆగష్టు 28 (మనం న్యూస్):** తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రము లోని స్థానిక పట్టణము లో ఇస్రో శాస్త్ర వేత్తలు చేసిన కృషి అభినందనీయమని వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపెల్లి రమేష్,అన్నారు సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రం లోని స్థానిక వికాస్ పాఠశాలలో చంద్రయాన్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమం లో వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపెల్లి రమేష్ పాల్గొని స్కూల్ విద్యార్థుల కు చంద్రయాన్-3 కి సంబంధించిన అనేక రకాల రాకెట్ పేలోడ్, ల్యాండర్ రోవర్ కి సంబంధించిన వివిధ నమూన లను ప్రదర్శించారు.అలాగే వర్కింగ్ మోడల్స్ ని ఉపయోగించి చంద్రయన్-3 ఎలా పని చేస్తుందో దాని వల్ల కలిగిన లాభాల ను శాస్త్రవేత్తల కృషిని కొనియాడారు. అనేక చార్ట్ వర్కుల ను ప్రదర్శించారు.ఈ సందర్భం గా తళ్ళపెల్లి రమేష్ మాట్లాడుతూ., భారత దేశ చరిత్ర ప్రపంచ దేశాలకి ఉన్నతిగా తెలిసిందని అన్నారు.ఈ క్రమానికి ఇస్రో సైంటిస్ట్ కొండం వంశీ పాల్గొని విద్యార్థుల ను ఉద్దేశించి చంద్రయాన్-3 కి సంబంధించిన అనేక అంశాల ను చర్చించడం జరిగింది. కార్యక్రమం లో డైరెక్టర్స్, విజయ్, భాస్కర్, ప్రధానోపాధ్యాయులు, వేణుమాధవ్,ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ నాగరాజు, జగన్, నాగశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల, తల్లిదండ్రులు, పాల్గొన్నారు

# హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన



**మరిపెడ, ఆగస్టు 28(మనం న్యూస్):** ప్రజ్వల స్వచ్చంద సంస్థ హైదరాబాద్, మహిళా శిశు సంక్షేమ శాఖ మరిపెడ ప్రాజెక్ట్, మరిపెడ మండలం,మెహబూబాబాద్ జిల్లా ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణా పైన అంగన్వాడీ టీచర్స్ కీ రెండు రోజులు ట్రైనింగ్ ను సీడీపీఓ శ్రీరీష, ప్రజ్వాల సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య జ్యోతి ప్రజ్వలన తో,లచ్య తండా ,రైతు వేదిక హాల్ లో ప్రారంభించడం జరిగింది. ఈ ట్రైనింగ్ ను ఉద్దేశించి సీడీపీఓ శిరీష మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉందని, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురవుతున్నారన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను సమాజంలో అమలు చేయాలనీ, ప్రతి గ్రామం లో ఇలాంటి కార్యక్రమం లను చేయడానికి ప్రజలను అప్రమత్తం చేయడానికి మా సహకారం ఉంటుంది అని అన్నారు. అంగన్వాడీ టీచర్ తమ పరిధి లోని అన్ని వర్గాల ప్రజల సామజిక ఆర్థిక స్థితి గతులపై అవగాహనా పెంచుకొని అందరిని అప్రమత్తం చేయాలన్నారు. అనంతరం ప్రజ్వల సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య మాట్లాడుతూ ప్రజ్వల స్వచ్చంద సంస్థ ఈ అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా గత 27 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత ఐసీడీఎస్, పోలీస్, జ్యూడిషల్ సమన్వయంతో ఇప్పటి వరకు 28000 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. నేటి యువత ఇంటర్నెట్ మొబైల్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు వారిని గమనిస్తూ అప్రమత్తం చేయాలన్నారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలలో అంగన్వాడీ టీచర్ లకు అవగాహనా కల్పిస్తూ సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతం చేస్తున్నామన్నారు. ఈ శిక్షణలో టీచర్లకు లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజ్వల కోఆర్డినేటర్ చంద్రయ్య ,శ్రీకాంత్, శ్రావ్య అంగన్వాడీ సూపెర్వైజర్స్ శ్రీమతి. రాజ్యలక్ష్మి,, విజయలక్ష్మి, పద్మ, రాణి, కవిత, శ్రీలత పాల్గొన్నారు.

# కొరివి గంగమ్మ తల్లి ఆలయంలో చోరీ..!

## -యాభై వేల రూపాయల వస్తువులు చోరీ



**కురవి, ఆగస్టు 28 (మనం న్యూడ్):** ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడిన ఘటన మండలం లోని కురవి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల వి ఎ ం ా ల ప్రకారం....మండల కేంద్రం లోని పెద్ద చెరువు వద్ద కురవి గ్రామ యాదవ్ కులస్తులు నిర్మించిన శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం రోజు వారిలాగానే ఆదివారం ఆలయానికి తాళం వేయడం జరిగింది. సోమవారం ఉదయం ఆలయంలో పూజలు నిర్వహించడం కొరకు రావడం తో తలుపులు తెరిచి ఉన్నాయి. అనుమానం వచ్చి ఆలయం మొత్తం పరిశీలించగా ఆలయంలోని వెండి వస్తువులు, హుండీ దొంగలించపడ్డాయి అని గమనించగలరు.ఆలయం లో సుమారు యాభై వేల విలువ గల వెండి వస్తువులు పోయినాయి. అందులో ఒక వెండి హారతి ప్లేట్, వెండి ఉద్ధరినీ (తీర్థం పోసేటివి), వెండి చెంచా, స్టీల్ హుండీ అందులోని డబ్బులు పోయినట్లు పేర్కొన్నారు.వెంటనే కురవి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కురవి ఎస్సై బైరి గోపి సిబ్బంది తో వచ్చి ఆలయాన్ని పరిశీలించి వెంటనే క్లూస్ టీం ని రప్పించి వేలి ముద్రలు సేకరించి కేసు నమోదు చేసి దొంగల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్సై తో పాటు క్లూ టీం సభ్యులు,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ లు చిర్ర యాకయ్య, భద్రు ఆలయ బాధ్యులు పుణ్యపూర్తి రాము యాదవ్, నద్దునూరి మహేష్ యాదవ్, బుర్ర వీరబాబు యాదవ్, ఈర్ల ఉపాకర్ యాదవ్,తరాల శ్రీను, బాలారాజు, వీరన్న,అనబత్తుల వీరభద్రం,తొడుసు సోమయ్య, ఉమేష్, కొండ రాజు,మహేష్, తదితరులు ఉన్నారు.

## హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# టెట్ టెస్ట్ ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ



**తొర్రూర్ ఆగస్టు 28 (మనం న్యూస్):**హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తొర్రూర్ రాయపర్తి పెద్ద వంగర మండలాలలో ప్రవేశా పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాజంలో విద్య, వైద్యం ఎంతో ముఖ్యమని విద్య వైద్యం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి గత 30 సంవత్సరాలుగా తొర్రూరు మండలం సహా చుట్టుపక్కల గ్రామాలలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్లు, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాటశాలల పునర్నిర్మాణాలతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తి ఆర్థికంగా బలపడితే తన కుటుంబం మాత్రమే బాగుపడుతుందని ,అదే వ్యక్తి ఉన్నత చదువులు చదివి మంచి విద్యావంతుడుగా మారితే తనతో పాటు తన చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా మారుస్తాడని, అతన్ని చూసి మరికొందరు విద్య పట్ల అకర్షితులౌతారని వివరించారు. విద్యార్థులు ప్రస్తుతం ఉన్న సమాజంలో ఎలాంటి చెడు మార్గాలను ఎంచుకోకుండా, మంచిగా చదువుకోవాలని, అందుకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ వారి చదువు కోసం ఎన్నో ప్రోత్సాహకాలను అందిస్తూ, మంచి కార్యక్రమాలను చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తక్షణమే 2 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు టీఈటి ఉచిత స్టడీ మెటీరియల్ అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్షులు జక్కుల రామ్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సోమరాజు శేఖర్ ప్రసాద్ మహబూబ్ రెడ్డి మహిళ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటాం

## మినీ అంగన్ వాడీలు



**మరిపెడ, ఆగస్టు 28(మనం న్యూస్)**: తెలంగాణ మినీ అంగన్వాడీ టీచర్ అసోసియేషన్ స్థాపించిన నాటి నుంచి ఎన్నో విధాలుగా సమస్య ఒక్కొక్కటి పరిష్కారం చేసుకుంటూ ఇవ్వాళ మినీ అంగన్వాడీ ప్రధాన అంగన్వాడిగా మార్చిన సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటామని మనీ అంగన్ వాడీలు అన్నారు. తమను అప్ గ్రేడ్ చేస్తు ప్రకటన విడుదల చేయటంపై హర్షం వ్యక్తం చేస్తూ మరిపెడ క్లస్టర్ సీడీపీఓ శిరిషను సోమవారం శాలువాతో సత్కరించారు. తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో మరిపెడ ప్రాజెక్ట్ మినీ టీచర్లు మెయిన్ టీచర్లగా ప్రధాన టీచర్లు ఏర్పడ్డ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు టి నాగమ్మ డీఎస్ శివమ్మ పి సుజాత బూబా చంద్రమతి రజిత రోజా సరిత సౌందర్య విజయ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.